విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 06, ఏప్రిల్ 2023

టీడ్కో గృహాల లబ్ధిదారులకు సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : గత తెలుగుదేశం ప్రభుత్వం నంద్యాల, కర్నూలు, ఆదోని కేంద్రాలలో నిర్మించిన టిడ్కో గృహాలు ఏమయ్యాయి అని రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు వైయస్సార్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం స్థానిక సాయిబాబానగర్ సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సీపీఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ ,టీడీపీ జిల్లా నాయకులు శ్రీరాములు, నంద్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు చింతలయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా గత టిడిపి ప్రభుత్వం 90 శాతం నిర్మించిన గృహాలను అన్ని వసతులు కల్పించి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జగనన్న కాలనీ, వైయస్సార్ కాలనీల్లో ప్రజలందరికీ ఇసుక, కంకర, కడ్డీలు ఉచితంగా సప్లయ్ చేసి ప్రభుత్వమే నిర్మించి వారికి అందజేయాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు నన్ను ఎన్నికల్లో గెలిపిస్తే 32లక్షల ఇల్లు పేదలకు నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకో పోగా నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇంటి స్థలాలు లేనివారికి పట్టణ ప్రాంత వాసులకు ఒక సెంటు స్థలం, గ్రామాలను నివసించే వారికి ఒకటిన్నర సెంటు స్థలం ఇస్తామన్నారు. అలా కాకుండా పట్టణ ప్రాంతాలకు సెంటున్నరా, గ్రామీణ ప్రాంత వాసులకు రెండున్నర సెంట్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరారు.

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అండగా .... సీపీఐ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తలపెట్టిన టీడ్కో గృహాల లబ్ధిదారులు గృహాల్లో ప్రవేశించే వరకు సీపీఐ ఎల్లప్పుడు సీపీఐ అండగా ఉంటుందన్నారు. ప్రజా సంఘాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్‌లు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటిసి కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో 2కోట్ల 24 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. పట్టణంలోని 2వ, 5వ, 11వ వార్డులలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలను వారు ప్రారంభించారు. నంద్యాల పట్టణాభివృద్దే ధ్యేయంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని, అధికారం చేపట్టినాటి నుండి అనేక అభివృద్ధి పనులను చేపట్టామని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం ఓటు రాజకీయాలు చేస్తున్నారని, వారు నంద్యాలలో జరిగిన అభివృద్ధిని చూడాలన్నారు. నాడు-నేడు ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, విద్యార్థుల భవిష్యత్తుపై దేశ భవిష్యత్తు ఆధారపడిందని గ్రహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టిని సారించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పామ్ షావలి, ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్ర శేఖర్, దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, కౌన్సిలర్లు సాదిక్, ఆరిఫ్ నాయక్, తమీం, సమద్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడే వైఎస్సార్ ఆసరా పథకం కార్యక్రమం

విశాలాంధ్ర - బనగానపల్లె : గురువారం వైయస్సార్ ఆసరా పథక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివరామయ్య పేర్కొన్నారు. గురువారం ఉదయం 10గంటలకు బనగానపల్లె పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు పోస్టరు విడుదల

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నందు బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ కార్యకర్తలతో కలిసి జగనన్నే మా భవిష్యత్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్ అనే నినాదంతో ఈ నెల ఏడో తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రామాలలో గృహ రథసారథులు, కన్వీనర్లు కలిసి ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలకు చేసిన సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయి అనే తేడాను ప్రజల్లోకి వెళ్లి వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని నవరత్నాల ద్వారా ప్రజల కష్టాలు తీరుస్తూ జనరంజకంగా పారదర్శకంగా రాష్ట్రంలో పరిపాలన ముందుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నియోజకవర్గంలో 14రోజులాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో గృహ రథసారథులు, కన్వీనర్లతోపాటు ప్రతి గ్రామంలో వైసిపి ముఖ్య నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకుర్మియా, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉసేనయ్యా, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, ధర్మారెడ్డి, తమ్మడపల్లి విక్టర్, వైయస్సార్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు సగినేల వెంకటరమణ,మహిళా ప్రధాన కార్యదర్శివనజ, పాల్గొన్నారు.

రమణీయం లక్ష్మి రంగనాథుని రథోత్సవం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : జూపాడు బంగ్లా మండలంలోని తర్తూరు గ్రామంలో వెలసిన లక్ష్మీరంగనాథస్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా బుధవారం సాయంత్రం అశేష జనవాహిని భక్తుల మధ్య స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. దేవాలయం నుంచి మేళ తాళాలతో పల్లకిలో రంగనాథుని ఉత్సవ విగ్రహమును తీసుకువచ్చి ర్రతంపై ఏర్పాటు చేశారు. రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన లక్ష్మీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా నలమూలల నుంచి భక్తులు స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. వేద పండితులు మంత్రోచ్ఛారనాలు మేళతాళాలతో శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామిని రథంపై ఆశీస్సులు చేయగా భక్తులు గోవింద నామ స్మరణ మధ్య రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథం ముందు బలిహారం చేశారు. రథోత్సవ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు తోగూర్ ఆర్థర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాన్ని ప్రారంభించారు. నందికొట్కూరు నియోజవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు బైరెడ్డి మల్లికార్జున రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్తూర్ గ్రామ సర్పంచ్ పిఎం నాగిరెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీ రంగనాథ రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాసిల్దార్ పుల్లయ్య యాదవ్ ఎంపీడీవో మంజులవాణి ఈఓఆర్డి మని మంజరి పర్యవేక్షించారు.లక్ష్మీ రంగనాథ రథోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకర్ రెడ్డి, నందికొట్కూరు అర్బన్ సీఐ విజయభాస్కర్, ఆత్మకూరు సిఐ సుబ్రహ్మణ్యం, జూపాడు బంగ్లా ఎస్సై వెంకటసుబ్బయ్య, మిడుతూరు ఎస్సై మారుతి శంకర్, పాములపాడు ఎస్ఐ అశోక్, బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై ఓబులేష్,నందికొట్కూరు ఎస్సై వెంకటరమణ, పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

జగనన్న మా భవిష్యత్తు

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించడంలో భాగంగా బుధవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు నాయకులతో కలిసి కేంద్ర కార్యాలయం నుండి పంపిన పోస్టర్ ఆవిష్కరణతో పాటుగా, వీడియోను మీడియాకు ప్లే చేసి చూపించారు.

నేడు బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : లక్ష్మీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని తర్తూర్ గ్రామంలో గురువారం అంతరాష్ట్రస్థాయి సీనియర్ విభాగం పెద్దబండ, ఎద్దులబండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి ఒక లక్ష, రెండవ బహుమతి 80,000 మూడవ బహుమతి 60000, నాలుగవ బహుమతి 40,000, ఐదవ బహుమతి 20000, ఆరవ బహుమతి 10000 అందజేయునట్లు నిర్వాహకులు తెలిపారు.

మాజీ ఎంఈఓ మృతి

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ పంచాయతీకి చెందిన మాజీ మండల విద్యాశాఖ అధికారి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్, బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యాశాఖ అధికారిగా, రాజకీయ నేతగా, నెట్ సెంటర్ యజమానిగా, శిరివెళ్ల మండలంలో విశేష పేరు ప్రతిష్టలు గడిచిన కాశీం ఆకస్మిక మృతి చెందడం పట్ల పలువురు నాయకులు, అధికారులు, ఆయన శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్యలో తరలివెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రసవత్తరంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

- గెలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు
- ఓటుకు.... నోటు.... గెలుపుపై పందేలు

విశాలాంధ్ర-డోన్ : డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పోటాపోటీగా న్యాయవాదులు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. గెలిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. డోన్ బార్ అసోసియేషన్‌లో 190 మంది ఓటర్లు ఉన్నారు. అయితే గతంలో నిర్వహించిన ఎన్నికల్లో ఓ వర్గం ప్యానల్ గెలిచింది. ఈ సంవత్సరం ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవంగా చేసు కునేందుకు అప్పటి అధ్యక్షుడు రేగటి రాజశేఖర్ రెడ్డి ప్రయత్నాలు చేశాడు. రాజశేఖర్ రెడ్డి మంత్రి బుగ్గనకు ముఖ్య అనుచరుడిగా.... డోన్ మండల ఎంపీపీగా ఉన్నారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు జరుగకుండా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మానం చేసి హైకోర్టుకు పంపారు. అయితే మరో ప్యానెల్ కు చెందిన న్యాయవాదులు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు బార్ కు ఫిర్యాదు చేసింది. దీంతో హైకోర్టు బారో సూచన మేరకు డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు.

సై అంటే.... సై.... : పోటీలో రేగటి రాజశేఖర్ రెడ్డి, కల్లా మహేశ్వరరెడ్డి ప్యానెల్ పోటీలో ఉంది. బార్ అసోసియేషన్‌లో ప్రధానంగా అధ్యక్షుడు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, ట్రెజరీ పోస్టులు ఉంటాయి... అయితే ఉపాధ్యక్షుడుగా శివ రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా బలరంగడు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అధ్యక్ష పదవికి ప్రస్తుత అధ్యక్షుడు రేగటి రాజశేఖర్ రెడ్డి, కల్లా మహేశ్వరరెడ్డి, కార్యదర్శికి శేషశయనరావు, కృష్ణ ప్రసాద్, ట్రెజరికి పులిదామోదర్, మంగమురి శీనులు పోటీలో ఉన్నారు.

రాజశేఖర్ రెడ్డి వ్యూహం ఫలించేనా....: ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి ఎలాగైనా ఎన్నికల గెలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గత కొన్ని సంవత్స రాలుగా న్యాయవాదులు డోన్‌కు సబ్ కోర్టు రావాలని కోరుకుంటున్నారు. అయితే మంత్రి బుగ్గన చొరవతో డోన్‌కు సబ్ కోర్టు వచ్చిందని.... ఎలాగై నా బార్ ఎన్నికలు నిర్వహించకుండా ఏకగ్రీవం చేసుకునేందుకు సీనియర్ న్యాయ వాదులను ఆశ్రయించారు. అయినా ఎన్నికలు జరుగుతుండటంతో... తమనే గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆయన వ్యూహం ఫలిస్తుందా లేదా అనేది చూడాలి. అయితే ఇదే రీతిలో మరో ప్యానెల్ కల్లా మహేశ్వర్ రెడ్డి ఓటర్లను తనదైన శైలిలో కలుస్తున్నారు. గతంలో కల్లా మహేశ్వర్ రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పనిచేశారు. అయితే డోన్ బార్ అసోసియేషన్లో అందరి సలహాలు సూచనలు తీసుకోకుండా ఏకగ్రీవంగా ఎలా చేసుకుంటారని ఆయన పోటీలో నిలిచారు.

మందు.... విందులతో....: డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తీవ్ర పోటీ నెలకొంది. ఎలాగైనా తమ ప్యానెల్‌ను గెలిపించేందుకు ఇరువురు న్యాయ వాదులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. ఎలాగైనా తమ ప్యానెల్ కు ఓటేయాలి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రాత్రిళ్ల సమయంలో డిన్నర్ ఏర్పాటుచేసి తమకు అనుకూలంగా మలుచుకునేందుకు కృషి చేస్తున్నారు.

ఓటుకు.... నోటు....గెలుపు పై పందేలు...: బార్ ఎన్నికల్లో గెలిచేందుకు ఓటుకు10వేల వరకు పంపిణీ చేసినట్లు సమాచారం... బార్ ఎన్నికల్లో గెలిచే ప్యానెల్ పై కొంతమంది బెట్టింగ్ కడుతునట్లు వినికిడి..... రాజశేఖర్ రెడ్డి ప్యానెల్ గెలుస్తుందని కొంతమంది....

మహేశ్వరరెడ్డి ప్యానెల్ గెలుస్తుందని కొంతమంది లక్షలల్లో బెట్టింగ్ కడుతునట్లు తెలుస్తోంది.. ఏది ఏమైనా డోన్ ప్రజల దృష్టి బార్ అసోసియేషన్ పై నే ఉంది.

నేడు ఎన్నికలు....:
డోన్ బార్ అసోసియేషన్లో నేడుఎన్నికలు జరగనున్నాయి. మధ్యాహ్నం వరకు ఎన్నికలు జరిగిన తర్వాత వెంటనే కౌంటింగ్ పూర్తి చేసి గెలిచిన అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారు. ఏది ఏమైనా నేడు బార్ అసోసి యేషన్‌లో జరుగుతున్న ఎన్నికలపై ప్రజల దృష్టికి మళ్ళింది.

సిద్దేశ్వరం అలుగు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

విశాలాంధ్ర - నంద్యాల : సిద్దేశ్వరం అలుగు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, తీగల వంతెన కాకుండా బ్యారేజ్ తో పాటు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలను సీపీఐ జిల్లా సమితి ఆమోదించింది. నంద్యాల సీపీఐ జిల్లా సమితి కార్యవర్గ సమావేశాలు నంద్యాల పట్టణంలో పి. సుంకయ్య అధ్యక్షతన 3, 4 తేదీలలో జరిగాయి. ఈ సమావేశాలకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజ నేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరోనా కారణంగా రద్దయిన ప్యాసింజర్ రైలు వెంటనే పునరుద్ధరించాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తీగల వంతెన కాకుండా బ్యారేజ్ తో పాటు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, నంద్యాల పట్టణంలో నీటి సమస్యలపై ప్రజలను చైతన్యపరచడం కోసం ఏప్రిల్ 14నుండి 15వరకు పాదయాత్రలు చేపడుతామని,డోన్ నియోజకవర్గం విలయతాండం చేస్తుందని, అనేక మంది ప్రజలు వలసలు వెళ్తున్నారని, వాటిని అదుపు చేయాలని, పనికి ఆహార పథకం పనులు చేపట్టాలని, హంద్రీనీవా కాలువ ద్వారా గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా 108చెరువులు నింపాలని ఉద్యమం చేపడుతామని, నందికొట్కూర్ నియోజకవర్గం నుండి కృష్ణానది జలాలు, పోతిరెడ్డిపాడు మల్యాల ఎత్తిపోతల పథకం, ముచ్చుమర్రి, తెలుగుగంగ, వెలుగోడు, బానకచర్ల అలగనూరులతో పాటు సీమ ప్రజల దాహం తీర్చి ప్రాజెక్టులు పూర్తి చేయాలని, పాణ్యం, గడివేముల మండలాల్లో రైతుల నుండి పరిశ్రమల ఏర్పాటు పేరుతో బలవంతంగా భూసేకరణ ఆపాలని, బాధితులకు సీపీఐ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యవర్గం కౌన్సిల్‌లో తీర్మానించిన తీర్మానాలను నంద్యాల సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్, నంద్యాల పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.సుబ్బరాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, ఐఎల్ఓ నాయకుడు వెంకటేష్‌లు తెలిపారు.

రైతులు లేక వెలవెల పోయిన గ్రామసభ

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని శివవరం గ్రామంలో తహాశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గ్రామసభ రైతులు లేక వేలవెల పోయింది. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షా సర్వేకు మండలంలోని శివవరం గ్రామాన్ని ఉన్నతాధికారులు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు బుధవారం శివవరం గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ముందస్తు సమాచారం అధికారులు ఇవ్వకపోవడంతో పట్టుమని పది మంది రైతులు కూడా హాజరు కాలేదు. గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలనుకుంటే ముందు రోజు దండోరా రూపంలో ప్రజలకు తెలియజేస్తే రైతులు అందరూ ఇంటి వద్ద ఉండి గ్రామసభకు హాజరవుతారు. కానీ గ్రామ రెవెన్యూ అధికారులు కార్యక్రమానికి కొద్ది గంటల ముందే దండోరా వేయించడం పై గ్రామ సభ పై గ్రామ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం గా వ్యవహరించారు. అనడంలో ఎలాంటి సందేహం లేదు. కోట్లాది రూపాయలు వెచ్చించి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన అవి ప్రజలకు చేరడం లేదని రైతులు వాపోతున్నారు. అయితే కొందరు రైతులు ఈ సర్వే వలన ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో గొడవలు జరిగే ప్రమాదం ఉందని విలేకరుల వద్ద వాపోయారు. ఏదేమైనా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల ఆదరణ అపురూపం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో మంగళవారం నిర్వహించిన మద్రామాయణ వైభవం ప్రవచన ఆధ్యాత్మిక సభకు భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంపై చాగంటి కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల శోభ హెూ టల్ ప్రాంగణంలో వివిధ సాహితీ, ధార్మిక సేవాసంస్థల ప్రతినిధులు బుధవారం ఉదయం బ్రహ్మ చాగంటి వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. చాగంటి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల నంద్యాల ప్రజల అభిమానాన్ని, ఆసక్తిని ప్రశంసించారు. కార్యక్రమ నిర్వహణకు చక్కని ఏర్పాట్లు చేసిన మన ఊరు మన గుడి మన బాధ్యత, ఆపద్బంధు సేవా సొసైటీ, నవనిర్మాణ సమితి, లయన్స్ క్లబ్ ఆఫ్ నంద్యాల సంస్థల ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వా హకులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ గత నెల రోజులుగా చాగంటి వారి కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ప్రోత్సాహం వల్ల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని రికార్డు సృష్టించారని తెలిపారు. శివకుమార్ రెడ్డి, డా. సహదేవుడు, గోళ్ల సుదర్శనం, మీడియా ఇంచార్జ్ చింతలపల్లి వాసు, యోగా ట్రస్ట్ దామోదర్ రెడ్డి, సభ్యులు, వలు సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి మనిషిని కోల్పోయాం

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన వ్యాపారి పువ్వాడి సుబ్రహ్మణ్యం మృతి ఎంతో బాధాకరమని బనగానపల్లి మాజీ శాసన సభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ అన్నారు. రామాపురం గ్రామానికి చెందిన పువ్వాడి సుబ్రహ్మణ్యం (57) బుధవారం సాయంత్రం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బిసి ఇందిరమ్మ రామాపురం గ్రామం చేరుకుని మృతి చెందిన సుబ్రహ్మణ్యం మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కుమారుడికి నెల రోజుల క్రితమే వివాహం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఐవి పక్కీరా రెడ్డి, మండల తెలుగు యువత నాయకుడు ఐ వి ఉగ్రసేనారెడ్డి, మారం పుల్లారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే మహిళల సంక్షేమం

విశాలాంధ్ర - పాములపాడు : మహిళలను అన్ని రకాలుగా ఆర్థిక అభివృద్ధి భావించడమే వైయస్సార్ ఆసరా పథకం లక్ష్మణ్ నందికొట్కూరు శాసనసభ్యులు తొగుర్ ఆర్థర్ తారన్నారు, మండల కేంద్రమైన పాములపాడులోని ఏఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పొదుపు మహిళల వైఎస్ఆర్ ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏపియం అనురాధ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లోని హాజరుకాగా నందికొట్కూరు శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పొదుపు మహిళలు అన్ని రకాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందితే మూడో విడత వైయస్సార్ పొదుపు మహిళల ఆసరా పథకం ద్వారా పొదుపు సంఘాల ఖాతాలో డబ్బులు వేయడం జరిగిందని అంతేకాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలలో ఎలాంటి అవినీతికి, మధ్యవర్తిత్వానికి తావు లేకుండా ఎక్కువ భాగం నేరుగా మహిళల బ్యాంకు ఖాతలలోనే డబ్బులు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలో 768పొదుపు సంఘాల గ్రూపులు ఉండగా మూడో విడత ఆసరా పథకం కింద 4కోట్ల 93లక్షల 75వేల 245రూపాయలు వారి ఖాతాలో వేయబడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో సుమిత్రమ్మ, ఎంపీపీ సరోజినీ వర్ధినియా, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ లక్ష్మీ శ్రీనివాస రెడ్డి, ఏపీఎంవిమలమ్మ,ఎంఈవోబాలాజీనాయక్,వివిధశాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు,మండల వైసీపీ నాయకులు పొదుపు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : మహిళల సంక్షేమం అభ్యున్నతికి వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సాయి సదన్ ఆడిటోరియంలో ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన నిర్వహి ంచిన వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వందలాదిగా తరలివచ్చిన పొదుపు మహిళలు వారికి అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ బనగానపల్లి నియోజకవర్గంలో 4285 పొదుపు సంఘాలలోని మహిళలకు 84 కోట్ల 89 లక్షల రూపాయలు వైయస్సార్ ఆసరా కింద మూడు విడతల్లో అందించినట్లు తెలిపారు. కొలిమి గుండ్ల మండలంలో 915పొదుపు సంఘాలలోని మహిళలకు నాలుగు కోట్ల 95లక్షల రూపాయలు మూడో విడతలో అందిస్తున్నట్లు తెలిపారు.వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, నాయకులు పేరం సత్య నారాయణరెడ్డి, పులి ప్రకాశ్‌రెడ్డి, సర్పంచులు ఎస్వి నారాయణరెడ్డి గురువిరెడ్డి ఈశ్వరయ్య శివ రాముడు పద్మావతి,ఎంపీడీవోసుబ్బరాజు, ఈఓఆర్డి తాహెర్ హుస్సేన్, ఏటీఎం గోపాల్ రెడ్డి,మండల సమైక్య అధ్యక్షురాలు మునేశ్వరి,పద్మావతి పాల్గొన్నారు.

యాగంటిలో చాగంటి కోటేశ్వరరావు

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలంలోని యాగంటి క్షేత్రం ఉమా మహేశ్వర స్వామి వార్లను ప్రవచన సార్వభౌమ బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు వెంట పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం ఉమా మహేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజ కార్యక్రమాలు నిర్వ హించినారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యం లో చాగంటి కోటేశ్వర రావును సన్మానించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, చిన్ను, దేవుడు, ఆర్కియాలజీ శాఖ సిబ్బంది శ్రీనివాసులు, కాల్వబుగ్గ ఆలయ కార్య నిర్వహణ అధికారి డిఆర్‌కెవి ప్రసాద్, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ దొనపాటి యాగంటి రెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన వృద్ధాశ్రమం ప్రారంభం

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని నంద్యాల రోడ్డు మారుతినగర్‌లో విద్యపోగు చిన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వృద్ధాశ్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వృద్ధాశ్రమం గోరంట్ల చిన్న రంగమ్మ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని బుధవారం నుంచి ప్రతిరోజు మూడు పూటలా వృద్ధులకు ఆహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు చిన్న తెలియజేశారు. అనంతరం వృద్ధులకు చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ లాలూ ప్రసాద్ ఆహారం వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, ఏసన్న, ఏసేపు, రాజనాల,స్వాములు వృద్ధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 06, ఏప్రిల్ 2023

జగన్నాథగట్టుపై మట్టిమాఫియాను అరికట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగన్నాథగట్టులో జర్నలిస్టులు స్థలాలల్లో ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్న అధికారపార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇన్‌చార్జి ప్రభాకర్, నాగేంద్రకుమార్, సత్రం రామకృష్ణ, అన్నారు. బుధవారం జగన్నాథగట్టులోని జర్న లిస్టుల స్థలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ వైసీపీ నేతలు చివరకు జర్నలిస్టుల స్థలాలను కూడా వదిలిపెట్టలేద న్నారు. మైనింగ్ అధి కారులు, రెవిన్యూ అధికారులు, పోలీసులు ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా నగరానికి 5కిలోమీటర్ల దూరంలో ఇంత పెద్దఎత్తున మట్టి తరలిస్తుంటే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్ వ్యవహారంపై పార్టీజాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుకు, యువగళం పాదయాత్రలో భాగంగా కర్నూలుజిల్లాకు వస్తున్న యువనేత నారాలోకేష్ దృష్టికి ఈ విషయం తీసుకుపోతామన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి వస్తే జగన్నాథగట్టులో జర్నలిస్టులకు గృహనిర్మాణాలు నిర్మించేందుకు కృషిచేస్తామన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, మైనింగ్ అధి కారులు అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర - పత్తికొండ : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య విమర్శించారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జనరల్ బాడీ సమావేశం తాలూకా కార్యదర్శి రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయి కరణం చేసే విధంగా ఆర్ఎస్ఎస్, మతోన్మాద సిద్ధాంతాలను బిజెపి పాలిత రాష్ట్రాలలో పాఠ్యాంశాలలో చేర్చడం జరిగిందని అసహనం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ, సామాన్య ప్రజలపై పెను భారంపడే విధంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను ఆకాశాన్ని అంటే విధంగా పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోడీ విధానాలను తూచా తప్పకుండా అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువజన సంఘాలు భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక : అఖిల భారత యువజన సమాఖ్య పత్తికొండ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షులుగా పెద్దయ్య, ఉపాధ్యక్షులుగా అల్తాఫ్, చిరంజీవి ప్రధాన కార్యదర్శిగా హనుమేష్, సహాయ కార్యదర్శులుగా విష్ణు, వినోద్, సురేంద్ర, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మస్తాన్ కార్యవర్గ సభ్యులుగా తొమ్మిది మందిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు భీమ లింగప్ప, పత్తికొండ,తుగ్గలి మండల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, సుల్తాన్ పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు-5 రోడ్డు జంక్షన్‌లో గల డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఆర్డీవో హరి ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎస్ ప్రతాప్ సూర్య నారాయణరెడ్డి, దళిత, బీసీ, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వేదిక వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దళిత సంఘాల నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, నగర మేయర్‌లు కేక్ కట్ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతోత్సవం వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన ఆశయ సాధనకు సమసమాజ స్థాపనకు మనమందరం కూడా కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడుని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో మనమందరం కూడా నడవాలని అన్నారు.నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ డాక్టరు బాబు జగ్జీవన్ రామ్ అందరూ సమానంగా ఉండాలని ఎంతగానో కృషి చేశారని అందుకు అనుగుణంగా ప్రస్తుత రాష్ట్ర సిఎం జగన్ ప్రభుత్వం ఆ విధంగా అడుగులు వేయడం జరిగిందన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, కర్నూలు ఆర్‌డిఓ హరి ప్రసాద్, సోషల్ వెల్ఫేర్ డిడి ప్రతాప్ సూర్య నారాయణరెడ్డి, మాజీ మేయర్ బంగి అనంతయ్య,మద్దయ్య,. బజారన్న, అనంతరత్నం, రెడ్డిపోగు రాజకుమార్,కైలాష్ నాయక్,చంద్రప్ప, వేల్పుల జ్యోతి, నాగేశ్వరి,రేణుకమ్మ,శ్రీరాములు, సోమసుందరం, రమేష్, సుభాష్ చంద్ర,చిటికల సామెల్, కాసారపు వెంకటేశ్వర్లు. గద్దల సుబ్బయ్య, తూర్పటి మనోహర్, రెడ్డిపోగు విజయ్, రామకృష్ణ,దారుర్‌నరేష్,ప్రవీణ్ కుమార్, సుభాకర్, మల్లెపోగు రాజన్న, నక్కల మిట్ట శ్రీనివాసులు పాల్గొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ని గురించి కొనియాడారు.

హాలహర్వి : గ్రామపంచాయితీ కార్యాలయంలో బుధవారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 116వ జయంతిని ఘనంగా జరిపారు. డాక్టర్ జగజీవన్ రామ్ చిత్రపటానికి సర్పంచ్ చలవాది రంగమ్మ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్,వైకాపా నాయకులు పంప ,రహమతుల్లా, సిబ్బంది వీరభద్ర,వెంకటేష్ పాల్గొన్నారు.ఎస్సీ కాలనీలో దళిత సంఘాల నాయకులు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .మండలంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతిని ఘనంగా జరిపారు.

ఆదోని టౌన్ : దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డి హెచ్ పిఎస్ జిల్లా సమితి సభ్యులు ఏ. విజయ్ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కుమార్ స్వామి, పట్టణ అధ్యక్షులు టి.వంశీ, ఉపాధ్యక్షులు మణి, రమేష్, నాయకులు ఎస్. నాగరాజు,ఎన్.కే. మారెప్ప, దేవేంద్ర, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : ఓటమి ఎరుగని ప్రజానాయకుడు,స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత హక్కుల పరిరక్షకుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ప్రకటించి గౌరవించాలని సర్పంచ్ భాగ్యరత్న కోరారు. వార్డుమెంబర్లు, ప్రతాప్‌రెడ్డి,రవి,రామచంద్రుడు, కార్యాలయ సిబ్బంది సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్, ఈరన్న,లాయర్ సోమశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : కర్నూల్ బార్ అసోసియేషన్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. నాగభూషణం నాయుడు ప్రధాన కార్యదర్శి ఎం.వి చక్రపాణి, వై. జయరాజ్,వి.మాదన్న,ఎం సుబ్బయ్య, పాపారావు, దస్తగిరి, లక్ష్మణ్, బి. చంద్రుడు, కె.రంగడు, జాన్సన్, పాల్గొన్నారు.

పెద్దకడుబూరు : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజు, శాంతిరాజు, వైఎస్సీపీ నాయకులు ముక్కరన్న, అర్లప్ప, పరమేష్, రాజేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వో నరసప్ప, మాజీ విఆర్‌ఓ రామలింగారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్ 30వ వార్డు పార్కులో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించిన పాణ్యం ఎమ్యెల్యే , టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి,కార్పొరేటర్ కాశపోగు జయరాముడు,దళిత క్రిస్టియన్ పోరాట సమితి నాయకులు రాజ్‌కుమార్,వైఎస్సార్ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సిసెల్ శివ, సందేపోగు, వైఎస్సార్‌సీపీ నాయకులు ముళ్ల హుస్సేన్ సాహెబ్ పలువురుకులప్రజాసంఘాలనాయకులుపాల్గొన్నారు.

కోసిగి : స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ప్రకాష్, నరసింహులు, ఈరన్న,కోడి. ఉరుకుందప్ప,చంద్రప్ప,శ్రీనివాసులు, వెంకటేష్, నాగేష్ ,హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పరి : స్వతంత్ర పోరాట వీరుడు బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలను దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.దళిత హక్కుల పోరాట సమితి మండల నాయకులు పులికొండ, యువ నాయకులు అశోక్, శివ, రంగన్న, నాగరాజు, హమాలి సంఘం నాయకులు జైపాల్, సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, మోట తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో బుధవారం భారతదేశ మాజీ ఉప ప్రధాని సమతవాది బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను పట్టణ కన్వీనర్ గజేంద్ర గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు డి.సుందర్ రాజు నాగప్ప యాదవ్ మన్సూర్ భాష చందు సుమన్ బాబు ఇబ్రహీం భాష కళ్యాణ్ రఘు మాల వెంకట రాముడు గుడిపాడు మద్దిలేటి బిస్కెట్ భాష తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని (సీపీఐ) (డిహెచ్‌పిఎస్) ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి. కృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి జి.మాధవ్ కృష్ణ ,బాలు రాజు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి డి.రాజు ,అలుగుండు గ్రామ శాఖ కార్యదర్శి ఎల్లప్ప, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ : దూర దృష్టి ఉన్న నాయకులు బాబు జగ్జీవన్ రామ్ అని, సమాజంలో పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సీనియర్ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. బుధవారం కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్ సాయి గురు దత్త పాలి క్లినిక్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అనగారిన వర్గాల ప్రజలకు పాదరక్షలు, గొడుగులు పంపిణీ చేశారు. శంకర్ శర్మ మాట్లాడుతూ ఎండలు అధికముగా ఉన్నాయని పేద ప్రజలు ఎండ బారిన పడకుండా కూలి పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీరుని త్రాగాలని నిమ్మరసం మజ్జిగ త్రాగాలని కోరారు.

6వ తరగతి అడ్మిట్ కార్డ్స్ విడుదల

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : 2023-24 విద్యా సంవత్సరం కోసం దేశ వ్యాప్తంగా అన్ని జవహర్ నవోదయ విద్యాలయాలలో 6వ తరగతిలో ప్రవేశానికి, జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 2023 అన్ని రాష్ట్రాలు, యు.టి.లలో 29.04.2023 (శనివారం) పరీక్ష నిర్వహించబడునని నవోదయ ప్రిన్సిపాల్ సాగరిక తెలిపారు. రిజిస్టర్డ్ చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నెంబర్, పాస్ వర్డ్‌గా పుట్టిన తేదిని ఉపయోగించుకొని అభ్యర్థులందరూ అడ్మిట్ కార్డులను వెబ్-సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవలన్నారు.

సీపీఐ పాదయాత్ర

విశాలాంధ్ర - కోసిగి : మండల పరిధిలోని చింతకుంట,పల్లెపాడు, మాలపల్లి వయా ఎమ్మిగనూరు వరకు కొత్త రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఐ కార్యదర్శి పి.తాయన్న, సహాయ కార్యదర్శి కె.ఉలిగయ్య ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర చేపట్టారు. ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ పాల్గొనీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకుంట పల్లిపాడు,మాలపల్లి వయా ఎమ్మిగనూరు వరకు ఆర్అండ్. బిరోడ్డును వేయాలని సీపీఐ బృందం పాదయాత్ర చేపట్టడం జరిగింది. ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయిన రోడ్లు వేయడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంవహిస్తున్నారన్నారు. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలుకు గురివుతున్నాయని, ఆటోలో వెళ్లే గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆర్.అండ్. బి. అధికారులు నిర్లక్ష్యం వస్తున్నారని, నిధులు వున్న రోడ్డు పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేట న్నారు.అధికారులు వెంటనే స్పందించి కోసిగి మీదుగా చింతకుంట,పల్లెపాడు,మాలపల్లి వయా ఎమ్మిగనూరు వరకుకొత్త రోడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార స్వామి, ఆచారి రాందాస్,వెంకటేశ్, సుధాకర్, లక్ష్మన్న, చింతకుంట, పల్లెపాడు, మాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా బుధవారం ఆర్డీవో మోహన్ దాస్, డిఎస్పి వెంకట రామయ్య చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ, మరియు గ్రామీణ ప్రాంత ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా తమ దాహార్తిని తీర్చుకునేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వేసవిలో ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని బీసీ సంక్షేమ సంఘం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, అర్బన్ సీఐ మురళీమోహన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దండి మల్లికార్జున, నాగేంద్ర, శంకరయ్య, లక్ష్మీనారాయణస్వామి, మోహన్, సుధాకర్ పాల్గొన్నారు.

నాడు నేడు పనులపై అసహనం

విశాలాంధ్ర-కోసిగి : స్థానిక కస్తూరిబా పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్.వేణుగోపాల్, బాలికల చైల్డ్ ఆఫీసర్ సునీతలు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మండలంలో100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. మండలంలో జరుగుతున్న నాడ-నేడు పనుల పై అసహనం వ్యక్తం చేశారు. ఈ పనిలో భాగంగా వచ్చిన 60 సంచుల సిమెంటు గద్ద కట్టడంపై సంబంధిత ఇంజనీర్లను, కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బైజుస్ ట్యాబ్‌లను ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోని ప్రాక్టీస్ టెస్ట్ ల పై, అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కస్తూరిబాయి ఎస్ ఓ పుష్పలత, పాఠశాల సిబ్బంది, సిఆర్పి అనంతరాంలు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పత్తికొండ : ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైకాపా నాలుగేళ్ల పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాయా లేదా తెలుసుకునేందుకు ఈనెల ఏడవ తేదీ నుండి మా నమ్మకం నువ్వే జగనన్న అనే నినాదంతో 1 కోటి 40 లక్షల ఇళ్ల సందర్శన కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. అర్హత కలిగి ఉండి ఇంకా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు తెలుసుకొని వాలంటరీ వ్యవస్థ, మండల కన్వీనర్లు, గృహ సారథుల ద్వారా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ నారాయణదాసు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, సర్పంచులు శ్రీరాములు, కేశవరెడ్డి, నాయకులు పల్లె ప్రతాప్ రెడ్డి, గాంధీ రెడ్డి, భాస్కర్ నాయక్, గుండు జిలాన్, షరీఫ్, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

అక్కాచెల్లెమ్మ లకు బాసటగా ఆసరా

విశాలాంధ్ర - నందవరం : అక్కాచెల్లెమ్మ లకు బాసటగా-వైయస్ఆర్ ఆసరా అని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. బుధవారం నందవరం మండల 648 గ్రూపులు 6410 మంది స్వయం సహాయక పొదుపు మహిళలకు వైయస్ఆర్ ఆసరా పథకం మూడో విడత కింద మంజూరైన రూ 2,59, 70,000/- చెక్కును ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కో ఇంటికి రూ. 2లక్షల నుంచి 3లక్షల వరకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వివరించారు. ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని మూడు మండలల వైయస్ఆర్ ఆసరా మొత్తం రూ.30,74,34,000/- అని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు జీవిత కాలంలో ఎన్నో అవమానాలు, ఆటంకాలు ఎదుర్కొని సమాజాన్ని ప్రభావితం చేయగలిగారన్నారు. 52 ఏళ్లపాటు పార్లమెంటును ఏలిన మహా అనుభవ శీలి. వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వేశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన సేవలు అనిర్వచనీయమన్నారు. ఇటువంటి మహనీయుడిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వైసీపీ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ దేవమ్మ, మండల కన్వీనర్ శివప్ప గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అల్లాబకాష్, ఎంపీడీవో క్రిష్టామూర్తి, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, ఇన్ చార్జ్ తహశీల్దార్ రఘు వీర, పెట శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు విరుపక్షి రెడ్డి, పల్లె శంకర్ రెడ్డి, వేంకటేష్ రెడ్డి, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సి.బెళగల్ : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందా లన్నదే సిఎం జగన్ ముఖ్య ఉద్దేశమని కోడుమూరు శాసనసభ్యులు జరదొడ్డి సుధాకర్ అన్నారు. బుధవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ కు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పూల వర్షం కురిపిస్తూ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ పార్టీ నాయకులు మరియు అధికారులతోకలిసి స్వాతంత్ర సమర యోధులు బాబు జగజ్జీవన్ రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ ఆసరా మూడవ విడత కింద మంజూరైన 4,71,7000 మెగా చెక్కును మండలంలో 835 గ్రూపులకు గాను అర్హులైన 8353 మంది సభ్యులకు చెక్కును అందజేశారు. మండల ఎంపీపీ బొంతల మునెప్ప, జడ్పిటిసి గిరిజోను, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ ఎం భాష, తులసి రెడ్డి, ఎంపీటీసీ వీరన్న గౌడ్, ముడుమాల జగదీశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ మెంబర్లు, మండల అభి వృద్ధి అధికారి ఏసీ రాముడు, ఏపీఎం వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సై పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో నెలకొన్న స్థల వివాదం విషయంలో ప్రజల పట్ల ఎస్సై వ్యవహరించిన తీరును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం ఉదయం ఆయన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీతో కలిసి ప్యాలకుర్తి గ్రామానికి చేరుకొని గ్రామంలోని మూడవ వార్డులో వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తకోట ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత కలిగిన ఎస్సై హెదాలో ఉన్న మీరే శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించడం సబబు కాదన్నారు. గ్రామ ప్రజలు న్యాయం చేయాలని స్టేషన్ ఆశ్రయిస్తే వారిపై దురుసుగా ప్రవర్తించి దూషించడం దారుణమన్నారు.గ్రామంలో మురికి నీటి కాలువకు అడ్డంగా గోడను నిర్మించి ప్రజలకు వ్యతిరేకంగా నడుచుకోవడమేమిటని ప్రశ్నించారు.అధికార పార్టీ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు వత్తాసు పలుకుతూ వారికి అండగా నిలిచి ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన ధ్వజమెత్తారు. అయితే ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ఈ స్థల వివాదంలో గ్రామస్తుల పక్షాన మేమున్నామని భరోసా ఇచ్చారు. అధికార పార్టీ నాయకులు కబ్జా చేసిన పోరంబోకు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఐదు సెంట్ల స్థలం గ్రామ పంచాయతీకి వదిలేయాలన్నారు. మిగిలిన 15 సెంటల్ స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో పాటు మీరే మాకే అమ్మండని,ఆ స్థలాన్ని కొని మొత్తం గ్రామానికి ఉచితంగా రాసిస్తామన్నారు.ఇదిలా ఉండగా స్థల వివాదం తెలుసుకొని గ్రామం చేరుకొని ప్రజల పక్షాన నిలిచిన మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్ రెడ్డి,మణి గాంధీలకు మహిళలు, గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుందరరాజు,వెంకటేశ్వర్లు, సలీం,జుట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.